అంగన్‌వాడీ కేంద్రాల తనిఖీ

- *జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి నసీం సుల్తానా*



అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న నసీం సుల్తానా

తాడూరు, మే14: మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాలను జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి నసీం సుల్తానా బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మౌలిక వసతులు సమకూర్చి చిన్నారులకు ఇబ్బందులు కలుగకుండా చూసుకోవాలని అంగన్‌వాడీ వర్కర్లను ఆదేశించారు. అందులో భాగంగా మౌలిక వసతులు సరిగ్గా లేవని, ఒక ప్రీ లిటి గేషన్ రావడం జరిగిందన్నారు. మండలంతోపాటు అన్ని అంగన్‌వాడీ కేంద్రాలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా చైల్డ్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టు ఆఫీసర్ సూపర్‌వైజర్ పంచాయతీ కార్యదర్శి అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలను అక్కడ కల్పిస్తున్న వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో సీడీపీవో దమయంతి, సబ్ ఇన్‌స్పెక్టర్ గురుస్వామి, సూపర్ వైజర్ గ్రామ కార్యదర్శి అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

కోడేరు: కరపత్రాలను విడుదల చేస్తున్న నాయకులు

కోడేరు, మే 14: ఈ నెల 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్. శ్రీనివాసులు పిలుపునిచ్చారు. మండలంలోని సీపీఎం కార్యాలయంలో బుధవారం నిర్వహించిన జనరల్ బాడీ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు.. కేంద్రంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత దేశంలో 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్లుగా కుదించి కార్మికులకు కార్మిక సంఘాలను నడుపుకునే ఏర్పాటు చేసుకు నే అవకాశం లేకుండా చేసిందన్నారు. చట్టం ప్రకారం ఏడు మంది కార్మికులు కలిసి ఒక సంఘాన్ని ఏర్పాటు చేసుకునే హక్కును కేంద్ర ప్రభుత్వం కాలరాసిందన్నారు. వీటన్నింటినీ తిప్పి కొట్టడానికి దేశ వ్యాప్తంగా 20న జరిగే సార్వత్రిక సమ్మెను కార్మికులు కలిసి జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు రవి, వెంకటయ్య, పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

మహాసభలను జయప్రదం చేయాలి

కొల్లాపూర్, మే14: సీపీఐ మండల మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ రాష్ట్ర నాయకుడు ఎస్ఎండీ ఫయాజ్ పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని కుడికిళ్ల, నార్లాపూర్, మొలచింతలపల్లి తదితర గ్రామాల్లో సీపీఐ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎర్ర జెండాతోనే పేదలకు న్యాయం జరుగుతోందన్నారు. కార్యక్రమంలో సీపీఐ మండల నాయకులు తుమ్మల శివ తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరగాళ్లపై అప్రమత్తంగా ఉండాలి

అవగాహన కల్పిస్తున్న ఎస్సై వెంకటేశ్వర్లు గౌడ్

లింగాల, మే 14: సైబర్ నేరాలగాళ్లపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై వెంకటేశ్వర్లు గౌడ్ అన్నారు. బుధవారం మండలంలోని అంబట్‌పల్లి, కోమటికుంట, లింగాల గ్రామాల్లో సైబర్ మోసాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుత సమాజంలో సైబర్ నేరగాళ్ల సంఖ్య పెరిగిందన్నారు. సీబీఐ పోలీసులమని, మీవాళ్లు ఏదో ఒక కేసులో అరెస్టు అయ్యారని, అలాంటివి నమ్మొద్దన్నారు. ముఖ్యంగా యూట్యాబ్ వీడియోలకు లైకులు కొడితే డబ్బులు వస్తాయని, క్రెడిట్ కార్డులాక్ అయిందని, ఈకేవైసీ చేయించుకోవాలని అనేక విధాలుగా నమ్మించి మోసాలకు పాల్పడుతున్నారని, అలాంటి వాటిని నమ్మి మోసపోకండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గ్రామాల్లో ఎవరైనా కొత్త వారు కనిపిస్తే వెంటనే 1930, 8712659680నెంబర్లకు ఫిర్యాదు చేయాలని కోరారు.

ధాన్యం సేకరణలో జాప్యం తగదు

- **కలెక్టర్ సంతోష్**

నాగర్‌కర్నూల్, మే 14: ధాన్యం కొనుగోలులో జాప్యం చేయొద్దని, కొనుగోలు కేంద్రాల వద్ద అధికారులు అందుబాటులో ఉండాలని కలెక్టర్ సంతోష్ సూచించారు. బుధవారం సాయంత్రం మండలంలోని వనపట్లలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం సేకరణలో జాప్యానికి తావు లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. కేంద్రాల వద్ద తప్పనిసరిగ్గా అధికారుల పర్యవేక్షణ ఉండాలని, రైతులు తరలించిన ధాన్యం నిల్వలను పరిశీలించారు. రైతుల నుంచి ఇప్పటివరకు సేకరించిన ధాన్యం నిల్వలు, మిల్లులకు తరలించిన ధాన్యం గురించి నిర్వాహకులను అడిగి తెలుసుకొని రికార్డులను పరిశీలించారు. కొనుగోలులో నిర్లక్ష్యానికి తావిచ్చే సొసైటీలకు వచ్చే సీజన్‌లో కేంద్రాలను కేటాయించొద్దని పౌరసరఫరాల శాఖాధికారులను ఆయన సూచించారు. కేంద్రాల వద్ద రైతులకు ఇబ్బందులు లేకుండాచూడాలన్నారు. లారీలు, హమాలీల కొరత తలెత్తకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మిల్లుల వద్ద మిల్లర్లు సకాలంలో ధాన్యం నిల్వలను దిగుమతి చేసుకునేలా పకడ్బందీ పర్యవేక్షణ జరపాలన్నారు. అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు.

వనపట్లలో కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ సంతోష్

గ్రామాభివృద్ధి పనులు పూర్తిచేయాలి

వంగూరు, మే 14: నిర్దేశిత సమయంలో గ్రామాభివృద్ధి పనులను పూర్తి చేయాలని కలెక్టర్ బదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు. మండలంలోని కొండారెడ్డిపల్లిలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను బుధవారం ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు కేవీ ఎ ఔడ్డితో కలిసి ఆయన పరిశీలించారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయంలో వివిధ శాఖల ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొండా డ్డెపల్లిలో రెండు వరుసల రోడ్డును త్వరగా పూర్తి చేయాలన్నారు. ప్రతి ఇంటికి సోలార్ విద్యుత్ సౌకర్యం అందించే పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో డీఆర్డీవో శ్రీనివాసులు, గ్రామ పత్యేకాధికారి విజయ్‌కుమార్, ఆర్‌అండ్‌బీ అధికారి దేశ్యానాయక్, నాగలక్ష్మి, విద్యుత్ అధికారి పాల్ రాజు పాల్గొన్నారు.

విరాళం అందజేస్తున్న శ్రీనుయాదవ్

ఆలయ నిర్మాణానికి విరాళం

వెల్దండ, మే 14: ఆలయాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తోడ్పాటునందించాలని కొట్ర గ్రామానికి చెందిన యువ నాయకుడు శ్రీనుయాదవ్ అన్నారు. బుధవారం మండలంలోని కొట్రలో నూతనంగా నిర్మిస్తున్న చెన్నకేశవ స్వామి ఆలయ నిర్మాణానికి శ్రీనుయాదవ్ రూ.10వేలు విరాళం అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రాములు, అల్లాజీ, వెంకటయ్య, రాములు, శ్రీను, హుస్సేన్, శ్రీను, కృష్ణయ్య, నిరంజన్ ఉన్నారు.

మహాసభలను జయప్రదం చేయండి

నాగర్ కర్నూల్ రూరల్, మే 14: జిల్లాలోని తెలకపల్లి మండల కేంద్రంలో అఖిల భారత యువజన సమైక్య (ఏఐవైఎఫ్) 17వ మహాసభల వాల్ పోస్టర్స్‌ను జిల్లా అధ్యక్షుడు దేశమోని ఆంజనేయులు బుధవారం విడుదల చేశారు. మే 15 నుంచి 18 వరకు ఏపీలోని తిరుపతిలో నిర్వహించనున్న 17వ జాతీయ మహాసభలను జయ ప్రదం చేయాలని తెలిపారు. వేనేపల్లి రవీందర్, సూర్య శుకర్ గౌడ్, నాయకులు నాగశేషు, రాము, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సెల్‌ఫోన్ అప్పగింత

చారకొండ, మే 14: చోరీకి గురైన సెల్‌ఫోన్ సీఈఐఆర్ సాంకేతిక పరిజ్ఞానంతో పట్టుకున్నట్లు ఎస్సై శంషొద్దీన్ అన్నారు. రెండు నెలల కింద సిరుసనగండ్ల సీతారామచంద్రస్వామి ఉత్సవాల్లో హైదరాబాద్‌కు చెందిన సాయిబాబా తన సెల్‌ఫోన్ పొగొట్టుకున్నాడు. బాధితుడు సీఈఐఆర్ యాప్‌లో దరఖాస్తు చేసుకోగా రికవరీ చేసి బాధితుడికి బుధవారం అందజేశారు. కార్యక్రమంలో ఏఎస్సై అంజయ్య, సైబర్ వారియర్ ఆంజనేయులు, రవి తదితరులు పాల్గొన్నారు.

బాధితుడికి ఫోన్ అప్పగిస్తున్న ఎస్సై శంషొద్దీన్

అంకితభావంతో పనిచేస్తే చక్కటి ఫలితాలు

- *ఉపాధ్యాయుల శిక్షణశిబిరాన్ని సందర్శించిన డీఈవో*

కల్వకుర్తి రూరల్, మే 14: ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులు అంకిత భావంతో పనిచేస్తే విద్యార్థులు ప్రజ్ఞావంతులుగా మారడంతో పాటుగా చక్కటి ఫలితాలు సాధించడానికి అవకాశం ఉంటుందని డీఈవో రమేశ్‌కుమార్ అన్నారు. బుధవారం కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రాథమిక పాఠశాలల ఎంఆర్‌పీలకు నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరాన్ని డీఈవో సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు అర్థమయ్యేవిధంగా బోధన చేసి ప్రైవేట్ బడుల కన్నా ప్రభుత్వ బడులలో మేలైన విద్యాబోధన అందించాలన్నారు. గతేడాది పోల్చితే ఈ ఏడాది పదోతరగతి వార్షిక ఫలితాల్లో 23వ స్థానం నుంచి 13వ స్థానానికి చేరిందన్నారు. ఉపాధ్యాయులు బాధ్యతాయుతంగా పనిచేస్తు విద్యార్థులను తీర్చిదిద్దాలన్నారు. కార్యక్రమంలో ఎంఈవో శంకర్‌నాయక్, డీఆర్పీలు రఘురామారావు, నెహ్రూప్రసాద్, రాజేందర్, శోభన్, రాజేందర్‌రెడ్డి, కృష్ణప్రసాద్, మణికంఠ, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శిక్షణలో సూచనలు చేస్తున్న డీఈవో

ఉపాధి కూలీల బకాయిలు చెల్లించాలి

ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న నాయకులు

ఉప్పునుంతల, మే 14: ఉపాధి కూలీల బకాయిలను వెంటనే చెల్లించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి నాగరాజు డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని తిప్పాపూర్, వెల్టూర్‌లో నిర్వహిస్తున్న ఉపాధి పని ప్రదేశాలను సందర్శించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పెరిగిన ధరలకు అనుగుణంగా ఉపాధి కూలీలకు రోజుకూలీ రూ. 600 ఇవ్వాలని కోరారు. ఉపాధి పనిదినాలు పెంచాలన్నారు. 18ఏండ్లు నిండిన వారందరికీ కొత్తగా జాబ్ కార్డులు జారీ చేయాలన్నారు. ఉపాధి కూలీలకు పనిముట్లు అందజేయాలన్నారు.మేటి మధు, ఉపాధి కూలీలు అంజయ్య, నిరంజన్, తిరుపత య్య, మల్లికార్జున్‌సింగ్ పాల్గొన్నారు.

కానిస్టేబుల్ కుటుంబానికి చేయూత

అచ్చంపేట రూరల్, మే 14: మండలంలోని శివారుతండాకు చెందిన కానిస్టేబుల్ పాత్లావత్ శ్రీనునాయక్ గతేడాది ఆగస్టులో విధినిర్వహణలో రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందాడు. విషయం తెలుసుకున్న 2013 కానిస్టేబుల్ బ్యాచ్‌కు చెందిన ఉమ్మడి మహబూబ్‌నగర్, నిజామాబాద్‌కు చెందిన స్నేహితులు స్పందించి శ్రీనునాయక్ కుమార్తె పేరున లింగాల ఎస్‌బీఐలో రూ.5లక్షలు భార్య చంద్రకళ ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశారు. అదేవిధంగా తల్లి లక్ష్మికి అచ్చంపేటలో కలిసి రూ.1.12లక్షలు నగదు అందజేశారు. కార్యక్రమంలో శ్రీనునాయక్ బ్యాచ్ స్నేహితులు మహేశ్, వెంకటేశ్, మల్లేశ్, కృష్ణ, దేవులనాయక్, మత్యనాయక్ పాల్గొన్నారు.

నగదును అందజేస్తున్న స్నేహితులు

దరఖాస్తుల ఆహ్వానం

గద్వాల టౌన్, మే 14 : గద్వాల ప్రభుత్వ వైద్య కళాశాలలో కాంట్రాక్ట్, గౌరవ వేతనం కింద పని చేసేందుకు అర్హులైన వారి నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కలెక్టర్ సంతోష్ బుధవారం ప్రకటనలో తెలిపారు. పది అసిస్టెంట్ ప్రొఫెసర్లు, 19 సీనియర్ రెసిడెంట్లు, 5 ట్యూటర్ పోస్టులు ఖాళీగా ఉన్నట్లు తెలిపారు. ఈ నెల 28వ తేదీన జనరల్ దవాఖానలో నిర్వహించే వాక్ ఇంటర్వ్యూకు హాజరు కావాలని కోరారు.

ట్రాక్టర్ బోల్తా : వ్యక్తి దుర్మరణం

తిమ్మాజిపేట, మే 14: ట్రాక్టర్ బోల్తా పడటంతో వ్యక్తి దుర్మరణం పాలైన ఘటన మండలంలో చోటుచేసుకున్నది. ఇందుకు సంబంధించి ఏఎస్సై శ్రీనివాస్, స్థానికుల వివరాల మేరకు.. మండలంలోని బావాజీపల్లికి చెందిన బత్తుల బాలస్వామి (48) 15రోజుల కిందట కొత్త ట్రాక్టర్ కొనుగోలు చేశారు. పొలం దున్నడానికి కొత్త ట్రాక్టర్‌తో బుధవారం తన వ్యవసాయ పొలం వద్దకు వెళ్లి, దున్నిన అనంతరం వడ్డు (వరం) దాటిస్తుండగా, ట్రాక్టర్ అదుపు తప్పి బోల్తాపడడంతో బాలస్వామి ట్రాక్టర్ కిందపడిపోయి అక్కిక్కడే మృతి చెందాడు. ఈ విషయం గమనించిన స్థానికులు జేసీబీ సాయంతో ట్రాక్టర్‌ను తొలగించి, ఆయన మృతదేహాన్ని వెలికితీశారు. ఈ సంఘటనపై మృతుడి భార్య రేవతమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై తెలిపారు.

బావిలోపడి వ్యక్తి మృతి

బిజినేపల్లి, మే 14: ప్రమాదవశాత్తు బావిలోపడి వ్యక్తి మృతిచెందిన ఘటన మండలంలోని పాలెంలో బుధవారం చోటుచేసుకున్నది. పోలీసులు తెలిపిన మేరకు.. గ్రామానికి చెందిన శ్రీనివాసులు (52) మూడురోజుల కిం దట ఇంటి నుంచి వెళ్లి పోయి తిరిగి రాలేదు. అతడి జాడకోసం కుటుంబ సభ్యులు వెతకగా.. బుధవారం పాలెం సమీపంలోని అయ్యగారి బావిలో శవమై కనిపించడంతో చుట్టుపక్కల వారు పోలీసులకు సమాచారమిచ్చారు. పోలీసులు ఘటనాస్థలానికి చేరుకొని మృతదేహాన్ని బయటకు తీసి, పోస్టుమార్టం నిమిత్తం నాగర్‌కర్నూల్ జనరల్ దవాఖానకు తరలించినట్లు తెలిపారు. ఈ ఘటనపై మృతుడి కుమారుడు సుదార్శన్ ఫిర్యాదుమేరకు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీనివాసులు తెలిపారు.

విద్యుదాఘాతంలో కాడెద్దు..

నాగర్‌కర్నూల్, మే 14: తెలకపల్లి మండలంలోని చిన్న ముద్దునూర్‌లో బుధవారం విద్యుదాఘాతంలో కాడెద్దు మృతి చెందినట్లు బాధితుడు నరేందర్‌రెడ్డి తెలిపారు. అదే గ్రామానికి చెందిన రఘుమారెడ్డి పొలంలో మేస్తుండగా ప్రమాదవశాత్తు ట్రాన్స్‌ఫార్మర్ వద్ద విద్యుత్ షాక్ గురై అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. ఎద్దు విలువ సుమారు 50 వేలు ఉంటుందని, ప్రభుత్వం బాధిత రైతు కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

అనుమానాస్పద స్థితిలో..

నాగర్ కర్నూల్ రూరల్, మే 14: మండలంలోని కుమ్మెర శివారు కేఎల్ఐ కాల్వ వద్ద అనుమానాస్పద స్థితిలో మహిళ మృతిచెందిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. వసంతాపూర్‌కు రాములమ్మ (40)కు నాలుగు సంవత్సరాల కిందట భర్త చని పోయారు. కాగా 2రోజుల నుంచి ఊర్లో కనిపించలేదని, ఈ క్రమంలో మంగళవారం రాత్రి కాల్వ వద్ద కుళ్లి పోయిన స్థితిలో మృతదేహంగా కనిపించిందన్నారు. రాములమ్మ విషయం పోలీసులకు తెలుపగా, వారు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని జిల్లా జనరల్ దవాఖాన మార్చురీకి తరలించారు. రాములమ్మను ఎవరైనా చంపి కాల్వలో పడేశారా? ఆత్మహత్య అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ కనకయ్య తెలిపారు.

బహిరంగ ప్రకటన

సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయునది మరియు హెచ్చరిక చేయునది ఏమనగా నా క్లయింట్ మెసర్స్ VDR వెంచర్స్, ప్రాతినిధ్యం వహిస్తున్నవారు శ్రీ వి.వినయ్ రెడ్డి, నివాసం: హైదరాబాద్ వారు దిగువ తెలిపిన వ్యవసాయ భూములను కొనుగోలు మరియు రిజిస్టర్ చేయాలని ఉద్దేశిస్తున్నారు:

పట్టాదారు నుండి కొనుగోలు	ఏరియా ఎక.-గుంటలు	సర్వే నెం.
శ్రీ అబ్దుల్ అబ్బాస్ తండ్రి శ్రీ అబ్దుల్ రజాక్	4-38	397/ఇ
అబ్దుల్ వహాబ్ తండ్రి అబ్దుల్ రజాక్	1-02	397/ఈ
Sh అబ్దుల్లా తండ్రి అబ్దుల్ రజాక్	1-00	397/అ
మొత్తం	7-00	

పైన తెలిపిన యజమానులు మరియు పట్టాదారులు అనగా **శ్రీ అబ్దుల్ అబ్బాస్, అబ్దుల్ వహాబ్, Sh అబ్దుల్లా, అందరూ స్వర్గీయ శ్రీ అబ్దుల్ రజాక్ కుమారులు మరియు న్యాయవారసులు, నివాసం: కోట్ర గ్రామం, వెల్దండ మండలం, నాగర్‌కర్నూల్ జిల్లా, టి.ఎస్.** వారి నుండి కోట్ర గ్రామ పంచాయతీ మరియు గ్రామం, వెల్దండ మండలం, నాగర్‌కర్నూల్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం వద్ద గల సర్వే నెం.397/pలో ఎక.7-00 గుంటలు భూమి. నా క్లయింట్ పైన తెలిపిన భూములను కొనుగోలు చేయుటకు అమ్మకం ప్రతిఫలంలో భాగంగా వారికి **బయానా మొత్తాన్ని** కూడా చెల్లించారు మరియు విడివిడిగా వారితో అమ్మకం ఒప్పందం కూడా కుదుర్చుకున్నారు.

ఎవరైనా వ్యక్తి/ ఆర్థిక సంస్థలకు యజమానిగా లేదా అగ్రిమెంట్ హోల్డర్‌గా లేదా ఏదేని ఇతర కెపాసిటీగా పైన తెలిపిన ఆస్తులకు సంబంధించి ఏదేని అభ్యంతరం లేదా హక్కు లేదా టైటిల్ లేదా ప్రయోజనం లేదా క్లెయిం కలిగి ఉన్నచో అతని/ఆమె అభ్యంతరాన్ని దాఖలు చేయవచ్చును మరియు పైన తెలిపిన అమ్మకం లావాదేవీ మరియు ఆస్తిపై ఏదేని అభ్యంతరం/ప్రయోజనం కలిగి ఉన్నచో ఈ నోటీస్ ప్రచురణ తేదీనుండి 07(ఏడు) రోజులలోగా అన్ని డాక్యుమెంట్ల రుజువుతో సదరు ఆస్తిలో అతని/ఆమె హక్కు లేదా ప్రయోజనంతో దిగువ సంతకందారును సంప్రదించండి. అతని/ఆమె హక్కును వినియోగించుటలో విఫలమైనచో నా క్లయింట్ పైన తెలిపిన ఆస్తులకు సంబంధించి సేల్ డీడ్ అమలుతో ముందుకు సాగుతారు మరియు ఆతరువాత ఎలాంటి క్లెయిలు/ప్రాతినిధ్యములు పరిగణించబడవు/అనుమతించబడవు మరియు అతనికి/ఆమెకు సదరు ఆస్తులపై ఎలాంటి హక్కు ఉండదు.

మొత్తం ఆస్తి: కోట్ర గ్రామ పంచాయతీ మరియు గ్రామం, వెల్దండ మండలం, నాగర్‌కర్నూల్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం వద్ద గల సర్వే నెం.397/pలో ఎక.7-00 గుంటలు మొత్తం వ్యవసాయ భూమి యావత్తు, సరిహద్దులు: ఉత్తరం: అబ్దుల్ వహాబ్ మరియు Sh అబ్దుల్లాకు చెందిన భూమి, దక్షిణం: వసంతపు శ్రీరాములుకు చెందిన భూమి, తూర్పు: 33 అడుగుల రోడ్ (నష్ట), పడమర: Md ఇస్మాయిల్‌కు చెందిన భూమి.

సం/- కె.వి. ప్రసాద్, అడ్వకేట్
ఇం.నెం.1-4-880/2/27/F-503,
ఉదయ "సూర్యా క్లాసిక్" అపార్ట్‌మెంట్స్, స్ట్రీట్ నెం.13, ఎస్‌బిహెచ్ కాలనీ,
గాంధీ నగర్, హైదరాబాద్-500080, టిఎస్. ఫోన్: 9866248810

మౌఖిక పరీక్షలకు 269మంది హాజరు

బల్మూరు, మే 14: తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు చేస్తున్న లబ్ధిదారులకు బుధవారం ఎంపీడీవో కార్యలయంలో 3వ రోజు బల్మూరు యూనియాన్ బ్యాంక్ ఆధ్వర్యంలో ఇంట ర్వ్యూలు నిర్వ హించారు. ఈ సందర్భంగా 438మంది దర ఖాస్తు చేసుకోగా.. ఇంటర్వ్యూలకు 269మంది హాజరైనట్లు సూపరింటెండెంట్ సుదర్శన్‌రెడ్డి, ఎంపీవో లక్ష్మణ్‌నాయక్ తెలిపారు. హాజరైన అభ్యర్థుల నుంచి ధ్రువీకరణ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో యూనియాన్ బ్యాంక్ మేనేజర్ పవన్‌కుమార్, జ్ఞానేశ్వర్, కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

లబ్ధిదారుల ధ్రువీకరణ పత్రాల పరిశీలన

అచ్చంపేటటౌన్, మే 14: పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో రాజీవ్ యువ వికాసం పథకానికి దర ఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల ధ్రువీకరణ పత్రాలను బ్యాంకు అధికారులు బుధవారం పరిశీలించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, కమిషనర్ యాదయ్య, కౌన్సిలర్లు, కోఆప్షన్ మెంబర్లు, బ్యాంకు మేనేజర్లు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్ యాదయ్య

వడ్ల కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఆర్డీవో

కొనుగోలు కేంద్రాల వద్ద ఏర్పాట్లు చేయాలి

బిజినేపల్లి, మే 14: ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద అన్ని ఏర్పాట్లు చేయాలని ఆర్డీవో సురేష్ అన్నారు. బుధవారం మండలంలోని సల్కర్‌పేట, వడ్డెమాన్ గ్రామాల్లో ప్రభుత్వం నుంచి ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని, రైతులకు అందుబాటులో ఉండి ఎప్పటికప్పుడు కేంద్రాల పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో తాసీల్దార్ శ్రీరాములు, సింగిల్‌విండో సీఈవో, రైతులు పాల్గొన్నారు.

నేడు రైతులకు అవగాహన సదస్సు

కల్వకుర్తి రూరల్, మే14: మండలంలోని పంజుగులలో పంచాయితీ కార్యాలయంలో గురువారం పంటల సాగుపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహిస్తునట్లు పంజగుల ఏఈవో పాషా బుధవారం తెలిపారు. గురువారం ఉదయం 9గంటలకు రాజేంద్రనగర్ ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ యూనివర్సిటీ శాస్త్రవేత్తల బృందం గ్రామానికి హాజరవుతున్నారని క్లస్టర్‌తో పాటు పరిసర గ్రామాల ప్రజలు అవగాహన సదస్సుకు హాజరై పంటల సాగుకు సంబంధించి తమ సందేహాలను నివృత్తి చేసుకోవాలని ఏఈవో కోరారు.

ఆర్థిక సాయం అందజేత

తిమ్మాజిపేట, మే 14: మండలంలోని చేగుంటలో నిరుపేద అమ్మాయి వివాహానికి గ్రామానికి చెందిన వ్యాపారవేత్త సురేందర్‌రెడ్డి ఆర్థిక సహాయం అందజేశారు. గ్రామానికి చెందిన జగ్గని బుచ్చన్న కుమార్తె గీతాంజలి వివాహానికి ఎమ్మెస్సార్ ట్రస్ట్ ద్వారా రూ.10 వేలు అందజేశారు. కార్యక్రమంలో గడ్డం చెన్నయ్య, మల్లయ్య, శ్రీశైలం, వెంకట్‌రెడ్డి, నర్సింహులు, బాలకృష్ణారెడ్డి, స్వామి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

సమ్మర్ క్యాంప్‌ను సద్వినియోగంచేసుకోవాలి

పెద్దకొత్తపల్లి, మే 14: మండలంలోని దేవునితిర్మాలపూర్, సాతాపూర్ గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలో సమ్మర్ క్యాంప్‌లో నిర్వ హించే స్పోకెన్ ఇంగ్లిష్, కరాటే ఇండోర్ గేమ్స్‌లలో శిక్షణను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎంఈవో శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆయా పాఠశాలల్లోని సమ్మర్ క్యాంప్‌ను ఆయన పరిశీలించారు. ఆయనతోపాటు ఆయా పాఠశాలల హెచ్ ఎంలు తదితరులు ఉన్నారు.

నర్సరీల పరిశీలన

నర్సరీని పరిశీలిస్తున్న ఎంపీడీవో కృష్ణయ్య

ఊర్కొండ, మే 14: వన మహోత్సవానికి మొక్కలు సిద్ధం చేయాలని ఎంపీడీవో కృష్ణయ్య నిర్వాహకులకు సూచించారు. మండలంలోని నర్సంపల్లి, ఊర్కొండపేట గ్రామాల్లో బుధవారం పర్యటించి గ్రామంలోని నర్సరీలను పరిశీలించి మాట్లాడారు.. ప్రతి మండలానికి 41670 మొక్కలకు పైగా నాటేందుకు లక్ష్యం పెట్టుకుందన్నారు. అలాగే నర్సంపల్లిలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరైనా లబ్ధిదారులు ఇంటి నిర్మాణాలు త్వరగా చేపట్టాలని ఎంపీడీవో లబ్ధిదారులకు సూచించారు. కార్యక్రమంలో ఏపీవో నర్సింహ, కార్యర్శులు మంజుల, ఇబ్రహీం పాల్గొన్నారు.

31లోగా ఫీజులు చెల్లించాలి

కల్వకుర్తి రూరల్, మే14: అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ సెమిస్టర్ ఫీజులు ఈ నెల 31లోగా చెల్లించాలని కో-ఆర్డినేటర్ బుధవారం తెలిపారు. కల్వకుర్తి ఓపెన్ యూనివర్సిటీ 2, 4, 6 సెమిస్టర్ విద్యార్థులు ఈ నెల 31లోగా మీసేవా కేంద్రంలో చెల్లించి హాల్ టికెట్లు పొం దాలని కో-ఆర్డినేటర్ తెలిపారు. వివరాలకు 738 292 9720, 9177597740కు సంప్రదించాలని కోరారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

కల్వకుర్తిరూరల్, మే14: కల్వకుర్తి మండలం తాండ్ర గ్రామ సమీపంలోని ఓ వెంచర్ ఎదుట పడిపోయిన గుర్తు తెలియనివ్యక్తి (63) కల్వకుర్తి ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన మంగళవారం చోటు చేసుకున్నది. ఎస్సై మాధవరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. తాండ్ర